# లోహాలు - ధర్మాలు

పల్లవి : లోహమా ! ఓ లోహమా !
ఎంత చిత్రమైనదమ్మా నీ ధర్మమూ ॥లోహమా!॥

చరణం: తాంతవత స్తరణీయత నీ ధర్మాలూ
ధ్వని గుణమూ ద్యుతి గుణమూ కలిగుంటావూ ॥తాంతవత॥
అన్ని లోహాలూ కాదు
కొన్ని లోహాలకు వెసులుబాటు ॥అన్ని॥
పాదరసం ద్యుతిని మాత్రమే కలిగుంటుంది
సోడియం వంటివి స్తరణీయత ప్రదర్శించవు ॥లోహమా!॥

చరణం: ఆమ్లముతో చర్య వేళ ఎగబడతావూ
బుసబుసమని పొంగుతు హైడ్రోజన్నిస్తావూ ॥ఆమ్లముతో॥
అన్ని లోహాలూ కాదు
చురుకున్న లోహాలే చేయు ॥అన్ని॥
గోల్డ్ సిల్వరూ ప్లాటినం వంటి లోహాలూ
ఆమ్లాలతో హైడ్రోజన్ నివ్వవని తెలుసూ ॥లోహమా!॥

చరణం: ఆక్సిజన్ తో చర్య జరిపి ఆక్సైడ్ నిస్తావూ
హైడ్రోజన్ తో చర్య వల్ల హైడ్రైడ్ నిస్తావూ ॥ఆక్సిజన్॥
ఆవర్తన పట్టికలో
ఎడమపైపు ఉంటావూ ॥ఆవర్తన॥
ఎడమ నుండి కుడికి లోహ ధర్మం తగ్గునులే
పై నుండి కుడికి లోహ ధర్మం పెరుగునులే ॥లోహమా!॥

రచన
చల్లపల్లి రవి

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

CHALLAPALLI RAVI - 8985151996
SA(PS) – GOVT. RAMJEE HIGH SCHOOL
MACHILI PATNAM - KRISHNA DISTRICT.